శ్రీ భైరవ స్తోత్రమ్

- భావార్థముతో -

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

శ్రీ మదభినవగుప్తాచార్య విరచిత

భైరవ స్తోత్రమ్

(భైరవుడంటే పిలవగానే పలికే మన వెంటపడి ఏమి కావాలని అడుగుతూ అవసరమైన ప్రయోజనాలను సమకూర్చేవాడు అని సంప్రదాయకుల అభిప్రాయం. ప్రత్యభిజ్ఞా పరిపాషి పదకోశం ప్రకారం " భై ర వ " అను మూడు అక్షరాలలో 'భ' అంటే భరణం, రక్షణం – 'ర' అంటే రవణం లేదా సంహారం – 'వ' అంటే వమనం లేదా సృష్టి అని అర్థం. అంటే సృష్టి, స్థితి, లయ సమన్వితమైన ఆ పరమశిబుడే భైరవ పదానికి అర్థం. ఈ పద దైవాన్ని భావించి పరవశించి అభినవ గుపప్తుడనే కాశ్మీర సైవ దార్శినికుడు చేసిన గానమిది.) (అతని ఆనంద తుంజిలాంతర్కణ నుంచి భక్తి అద్వైత భావనా పారవశ్యంతో ఉప్పొంగిన కవితా ధార)

ఓం నమో భగవతే భైరవాయ

01. వ్యాప్తచరాచరభావవిశేషం
చిన్మయమేకమనన్తమనాదిమ్।
భైరవనాథమనాథశరణ్యం
త్వన్మయచితయా హృది వన్దే॥

హే భైరవ నాథా – ఈ స్థావర జంగమాత్మక ప్రపంచ మంతా, ప్రపంచంలో ప్రతి భావ పదార్థంలో నువ్వు వ్యాపించి ఉన్నావు. నీవు చైతన్య స్వరూపుడవు. అద్వితీయుడవు. భైరవనాథా నీవు అనాదివైనా అనాథలైన వారందరికి శరణ్యుడవు. దేశ, కాల, వస్తు, కృత పరిచ్ఛేదము లేని నీ స్వరూపమును నా హృదయములో నింపుకుని చిత్తంతో ధ్యానిస్తున్నాను.

Kiron Type Institute

02. త్వన్మయమేతదశేషమిదానీం భాతి
మమ త్వదనుగ్రహశక్త్యా।
త్వఇచ్ఛ మహేశ! సదైవ మమాత్మా
స్వాత్మయ మమ తేన సమస్తమ్॥

హే భైరవ నాథా – ఈ సృష్టిని విభాగ దృష్టితో చూస్తే – ఈ ప్రపంచం, భగవంతుడైన భైరవనాథుడు, నేను – అనే మూడు భాగాలుగా గోచరించ వచ్చు. ఈ ప్రపంచమంతా తన కంటే వేరు అనే భావన వదలి తన స్వరూపమే అనే అభయస్థితిని పొందుటకు – సమస్తం మమ స్వాత్మయా అని ప్రార్థిసున్నాను.

03. స్వాత్మని విశ్వగతే త్వయి నాథే
తేన న సంస్కృతిభీతికథాస్తి।
సత్స్వపి దుర్ధరదుఃఖవిమోహ
త్రాసవిధాయిషు కర్మ గణేషు॥

హే భైరవ నాథా – ఈ ప్రపంచంలో అణువణువునా వ్యాపించివున్న ఆత్మ స్వరూపంతో నీవు విరాజిల్లుతుంటే నాకు సంసార భయం – కథా ప్రశంగ రూపంలో కూడా వుండదు. మేము ఆచరించే ఈ కర్మ గణం మోయలేని దుఃఖాన్ని; ధారా, పుత్ర, పశ్వాది సమస్త విషయాలపై వ్యామోహాన్ని, ఆ విషయ వాంఛలు తీరనప్పుడు మనస్సులో మాకు కలిగే అలజడిని పుంకాను పుంకంగా విస్తరింప జేస్తున్నాయి. ఇంత ఘోర విపాతం కల్గజేసే కర్మగణం వున్నా నీ నిరంతర భావనలో నాకు ఏ విధమైన భయం లేదు.

04. అన్తక! మాం ప్రతి మాదృశమేనాం
క్రోధకరాళతమాం విదధీహి!।
శఙ్కరసేవనచిన్తనధీరో
భీషణభైరవశక్తిమయోస్మి॥

హే భైరవ నాథా – ఓ యమ ధర్మరాజా క్రోధోద్రిక్తమైన చూపును నాపై ప్రసరింప జేయవద్దు. నీ చూపు విలువను సంతరించుకోవాలంటే నాపై ప్రయోగించకుండా వుండటమే నీకు తగిన విషయం. ఎందువలననగా నేను శంకరుని సేవిస్తూ ధ్యానిస్తూ ఎంతో గుండె నిబ్బరంతో వున్నాను. భైరవమూర్తి అయిన నీ శక్తి స్వరూపుడనై నేను శివకింకరుడై నున్న ఈ యమకింకరులు ఏమియూ చేయజాలదు.

05. ఇత్థముపోఢభవన్మయ
సంవిద్దీధితిదారితభూరితమిస్రః।
మృత్యుయమాంతకకర్మపిశాచైః
నాథ! నమోస్తు న జాతు బిభేమి॥

హే భైరవ నాథా – నీకు నమస్కారము చేసుకుంటున్నా. నీవైన నా చైతన్యాన్ని నీ అనుగ్రహం వల్ల పొందగలిగాను. ఈ చైతన్య భానుని సహస్ర రస్మulu నా హృదయంలోని అజ్ఞానంధకారాన్ని పటాపంచలు చేస్తున్నాయి. ఇక నాకు సాక్షాత్తు మృత్యుదేవత వల్ల గాని, పదే పదే సంసార చక్ర ప్రేరకమైన కర్మ మార్గం వల్లగాని భయంకర పిశాచాల వల్ల గానీ భయం లేదు. నేను ఇక ఎప్పుడు భయపడను.

06. ప్రోదితసత్యవిబోధమరీచి
ప్రోక్షితవిశ్వపదార్థసతత్వః।

భావపరామృతనిర్భరపూర్ణే
త్వయ్యహమాత్మని నిర్వృతిమేమి॥

“ఈ పద్యంలో విభోధ ప్రోక్షిత అని చెప్పుటచే ఉదయించిన సత్య స్వరూపమైన జ్ఞానమునందు అమృతమనే ద్రవరూపత్వము ధ్వనితము. ప్రోక్షణము అనేది అమృతం అనే ద్రవ పదార్థం చేతనేగా సాధ్యపడేది”. ఈ జ్ఞానామృతముతో ప్రపంచాన్ని ప్రోక్షణ చేయగా సాధనకు పూర్వం అజ్ఞానంచే భాసించిన ప్రపంచ రూపం పోయి ప్రపంచంలోని వాస్తవమైన ఆనందరూపమైన పరమేశ్వర స్వరూపం వ్యక్తమైంది. అట్టి నీవు నేనే. ఇప్పుడు నాకు పరిపూర్ణానందం కలుగుచున్నది.

07. మానసగోచరమేతి యదైవ
క్లేశదశా తనుతాపవిధాత్రీ।
నాథ! తదైవ మమ త్వదభేద
స్తోత్రపరామృతవృష్టిరుదేతి॥

హే భైరవ నాథా – ఈ శరీరం పై ఎప్పుడో ఆధ్యాత్మిక, ఆది దైవిక, ఆది భౌతిక తాపాలు మూడు కలిసి ఒక్కసారిగా ముకుమ్మడిగా దాడి చేసి శరీరాన్ని వశపరుచుకుంటాయో, అప్పుడు ఏర్పడ్డ పార తీవ్రత తగ్గాలంటే నీ అభేద భావనా స్తోత్రమే శరణ్యం. “అది తావుల్ దప్పెను మూర్ఛవచ్చెను తనువుల్ డశ్శెన్” అనే గజేంద్రుడి స్థితి.

08. శఙ్కర! సత్యమిదం వ్రతదాన
స్నానతపో భవతాపవినాశి।
తావకశాస్త్రపరామృతచింతా
స్యన్దతి చేతసి నిర్వృతిధారా॥

హే శంకరా! నిన్ను ఉద్దేశించి ఆచరించే వ్రతాలు, దానాలు, తపస్సులు కేవలం సంసార తాపవినాశకాలే కాని లౌకిక కర్మలలో శ్రాంతులైన వారికి తాత్కాలికమైన ఊరటను కలిగించేవే కాని, అసలైన ఆనందానికి స్వరూపభూతం కావు. అసలు ఆనందం నిన్ను ఉద్దేసించి చేసే స్తోత్రపరాంమృత చింతనలోనే వున్నది. అదే జ్ఞాన మార్గ వైశిష్ట్యం.

09. నృత్యతి గాయతి హృష్యతి గాఢం
సంవిదియం మమ భైరవనాథ!।
త్వాం ప్రియమాప్య సుదర్శనమేకం
దుర్లభమన్యజనైః సమయజ్ఞమ్॥

హే భైరవ నాథా - యజ్ఞోవై విష్ణువు - విశ్వవ్యాపకుడైన ఈశ్వరుడు యజ్ఞ కల్పుడు. యజ్ఞం లాగ యజమానికి ఫలదాత. అట్టి నీవు అసాధారణకు దుర్లభుడవు. జ్ఞానానంద స్వరూపుడవు. అట్టి నిన్ను పొందిన ఈ చేతన నర్తిస్తున్నది. ఆనందంగా గానం చేస్తుంది.


10. వసురసపౌషే కృష్ణదశమ్యాం
అభినవగుప్తః స్తవమిమమకరోత్।
యేన విభుర్భవమరుసంతాపం
శమయతి ఝటితి జనస్య దయాళుః॥

అభినవ గుప్తుడు పౌష కృష్ణ పక్ష దశమి నాడు ఈ భైరవ స్తోత్రాన్ని భైరవ రూపుడైన పరమశివుని ప్రీతికి రచించాడు. ఈ స్తోత్ర రచనచే సంతృప్తుడైన భైరవుడు ప్రాణికోటికున్న సంసార తీవ్ర తపాన్ని పూర్తిగా శమింపచేయాలని రచయిత అయిన అభినవ గుప్తుని ఆకాంక్ష.

// ఓం నమో భగవతే భైరవాయ //

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

భైరవ



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)

Kiron Type Institute